క్లుప్తంగా

చెన్నకేశవస్వామి రథోత్సవం



కోనరావుపేట: సుద్దాలలో శ్రీచెన్నకేశవస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం విజయదశమి రోజున రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ. మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

రేపటి నుంచి క్రీడాపోటీలు

బోయినపల్లి: కొదురుపాక హైస్కూల్ మైదానంలో ఈనెల 5, 6ల్లో మైభారత్ అండ్ కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మైభారత్ వలంటరీ గంగిపల్లి స్వామికుమార్ శుక్రవారం తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్, బ్యాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల కోడ్ అమలు



పార్టీ గుర్తు కనబడకుండా గోడకు పెయింట్ వేస్తున్న సిబ్బంది

వీర్నపల్లి: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎంపీడీవో బీరయ్య అన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలున్నందున గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, వాల్ రైటింగులు, జెండా గద్దెలకున్న పార్టీ గుర్తులను కనబడకుండా చేస్తామన్నారు.

మాదిగ సామాజికవర్గానికి అవకాశమివ్వాలి



మాట్లాడుతున్న భిక్షపతి

సిరిసిల్ల అర్బన్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు మాదిగ సామాజికవర్గానికి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల భిక్షపతి అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభాకర్, లక్ష్మణ్, రాజు, లచ్చన్న, రాకేశ్, బాలయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే విజయమని మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మాతృశ్రీ గార్డెన్స్‌లో కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

సంక్షేమ నిధిని ప్రైవేట్ పరం చేయొద్దు



మాట్లాడుతున్న రాములు

సిరిసిల్ల అర్బన్: కార్మిక సంక్షేమ నిధిని ప్రైవేట్ పరం చేయొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. శుక్రవారం సుభాష్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్మిక భవన్‌లో సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు శ్రీరాములు నర్సయ్య, శీలం రవి, చేరాల రవి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత



పెద్దూరులో చెక్కులు అందిస్తున్న నాయకులు

సిరిసిల్ల అర్బన్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగపరచుకోవాలని కాంగ్రెస్ నాయకుడు చెన్నమనేని కమలాకర్‌రావు అన్నారు. శుక్రవారం 8వ వార్డు పెద్దూరులో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మాజీ సర్పంచ్ రాకం రమేశ్, నాయకులు దేవయ్య, చంద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: నిమ్మపల్లిలో మాల సంఘం అధ్యక్షుడిగా బందెల సురేశ్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం సమావేశమైన సభ్యులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా బందెల జలేందర్, సభ్యులుగా సామల్ల అనంతం, సామల్ల రమేశ్, బండి సత్తయ్య, యాస ప్రవీణ్ తదితరులు ఎన్నికయ్యారు.



ఇల్లంతకుంటలో జమ్మి ఆకు తెంపుకుంటున్న ప్రజలు



ముస్తాబాద్: పోతుగల్‌లో రాములోరి పల్లకి సేవ



గంభీరావుపేట: జమ్మి చెట్టు వద్ద జన సందోహం

అంబరం.. విజయదశమి సంబరం

జిల్లాలో విజయదశమి పండుగ వేడుకలను గురువారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి పాలపిట్టను చూసి గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకును పంచుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద నృత్యాలు చేస్తూ సందడి చేశారు. రాంలీల, రావణ, మహిషాసుర దహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



బోయినపల్లిలో రావణ దహనం



వేములవాడ: తల్లిదండ్రులకు పాదాభివందనం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



తంగళ్లపల్లి: ఫ్రెండ్స్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిషాసుర దహనం



చందుర్తి: బండపల్లిలో దుర్గామాత యువసేన ఆధ్వర్యంలో రావణ దహనం



వేములవాడఅర్బన్: నాంపల్లిలో జమ్మి పూజలు



కోనరావుపేట: పూజల కోసం ద్విచక్ర వాహనాలను తీసుకొచ్చిన జనం



వీర్నపల్లిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



వేములవాడ: అంజనీ యూత్ క్లబ్ అమ్మవారిని రాజన్న గుడి చెరువులో నిమజ్జనం చేస్తున్న భక్తులు

దుర్గామాతా.. సెలవిక..

దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఇన్ని రోజులు ఘనమైన పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనానికి తరలింది. మండప నిర్వాహకులు వాహనాలను అలంకరించి.. అమ్మవారిని అందులో ఉంచి శోభాయాత్ర ప్రారంభించగా.. భక్తులు పాల్గొని పూజలు, నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలికారు. అనంతరం చెరువులు, వాగులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కోనరావుపేట: దుర్గామాత శోభాయాత్రలో మహిళల నృత్యం



ముస్తాబాద్: ఆవునూర్ నుంచి బెజవాడ కృష్ణ నదిలో నిమజ్జనానికి తరలుతున్న అమ్మవారు



వీర్నపల్లి: నిమజ్జనానికి బయలుదేరుతున్న దుర్గామాత



ఇల్లంతకుంట: దుర్గాదేవి మండపం వద్ద లక్కీ డ్రాలో ఎలక్ట్రిక్ స్కూటర్ గెలుచుకున్న మామిడి సాక్షి ప్రియవర్ధిని



తంగళ్లపల్లి: పద్మనగర్‌లో దుర్గాదేవి చీరను వేలంలో రూ.10వేలకు దక్కించుకున్న మోర శ్రీకాంత్



గంభీరావుపేట: మండల కేంద్రంలో సీతారాంబజార్ కూడలిలో సిమెంట్ రోడ్డుపై గుంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదుపుతప్పి గాయాలపాలవుతున్నారు. సిమెంట్ రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వినీల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం.: 9553998124

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు



మాట్లాడుతున్న రవిశంకర్

సిరిసిల్లటౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎద్దేవా చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేకపోయిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, రూ.4వేల పింఛన్లు, ఆడపిల్లలకు స్కూటీలు, కల్యాణలక్ష్మికి తులం బంగారం తదితర ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నాడని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ హామీలను నెరవేర్చలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిందలు వేస్తూ రేవంత్ సర్కారు కాలం వెళ్లబుచ్చుతోందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇప్పటికీ డ్రామాలాడుతోందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు.

నిధులు మంజూరు చేయాలి



బండి సంజయ్‌కి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయానికి ప్రహరీ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని గౌడ కులస్తులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దాదాపు రూ.2కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించతలపెట్టినట్లు తెలిపారు. నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, గంట బాలకృష్ణ, పందిర్ల లింగంగౌడ్, దేవయ్యగౌడ్, కిషన్‌గౌడ్, సత్తయ్యగౌడ్, అంజయ్యగౌడ్, ఎల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లకల్చరల్: నివాళి అర్పిస్తున్న సాహితీ సమితి ప్రతినిధులు



ముస్తాబాద్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు



గంభీరావుపేట: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

గాంధీకి నివాళి

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లాలో గురువారం నాయకులు, అధికారులు తదితరులు ఘన నివాళి అర్పించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి మౌనం పాటించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన సేవలు మరవలేనివన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తంగళ్లపల్లి తహసీల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు



ఇల్లంతకుంటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



బస్సుల్లో ప్రయాణికుల రద్దీ

ఇల్లంతకుంట: బతుకమ్మ, దసరా పండుగలు ముగియగానే తిరిగి స్వస్థలాలకు వెళ్లే క్రమంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. మండల కేంద్రంలోని బస్టాండ్ శుక్రవారం ఉదయం నుంచి సాయంకాలం వరకు బస్సులు ప్రయాణికులతో రద్దీగా వెళ్లాయి. సీట్లు దొరకక ప్రయాణికులు నిల్చొనే ప్రయాణించారు. అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించగా.. మహిళలు తమ పిల్లలతో ఇళ్లకు చేరుకున్నారు.

ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటకం



వీర్నపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గురువారం శ్రీదాసాంజనేయస్వామి నాట్య మండలి ఆధ్వర్యంలో బాలనాగమ్మ నాటకం నిర్వహించారు. ఇందులోని పాత్రదారులు తమ ప్రదర్శనలతో గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు. శనివారంతో నాటక ప్రదర్శన ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.